మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వైయస్ఆర్ ఆసరా కార్యక్రమంలో మంత్రి ధర్మాన

విశాలాంధ్ర-రణస్థలం : మహిళా సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలిపారు. ఆదివారం మండల కేంద్రం జిల్లాపరిషత్ హైస్కూల్ ఆవరణలో మహిళలకు వైయస్ఆర్ ఆసరా చెక్కులను పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న రాష్ట్రాభివృద్ధి చూడలేకే ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నారని దుయ్య బట్టారు. మహిళలు అభివృద్ధి చెందినపుడే రాష్ట్రం అభివృద్ధి సాధ్యపడుతుందని అందుకే మహిళాభి వృద్ధికే ఎక్కువ ప్రాధాన్యత సిఎం జగన్ ఇస్తున్నారని తెలిపారు. మళ్లీ మరోసారి జగన్‌మోహన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని మహిళలను ఆయన కోరారు. పార్టీ గుర్తుపై మహిళలకు అవగాహన కల్పించా లని పార్టీ శ్రేణులకు సూచించారు. విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల నియోజకవర్గ శాసన సభ్యులు గొర్లె కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజా సంకల్ప పాద యాత్రలో, ఎన్నికల మేన్‌పెస్టోలో మహి ళలు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఈ నగదును తమ ఖాతాల్లోకి జమ చేస్తా మన్నారు. అనంతరం ఆసరా సుమా రుగా రూ. 18 కోట్లు, 22 వేల మంది మహిళా సభ్యులకు చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి సిహెచ్ విద్యాసాగర్, జెడ్పీటీసీ సభ్యులు టి.సీతారాం, ఎంపీపీ పిన్నింటి రజని, వైస్ ఎంపిపిలు ఎం.కామ రాజు, ఆర్.భుజంగ రావు, నాయకులు పిన్నింటి సాయికుమార్, చిల్ల వెంకటరెడ్డి, పచ్చిగుళ్ల సాయిరామ్, దన్నాన సీతారామ్, జెఆర్‌పురం సర్పంచ్ బవిరి రమణ, భాస్కరరావు, అధికారులు ఐకెపి ఎపిఎం బివి రత్నం, సిసిలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మండల రైతు కులం సంఘ సమావేశం

విశాలాంధ్ర-కవిటి : మండల రైతు కులం సంఘ సమావేశం స్థానిక శ్రీ చింతామణి అమ్మవారి ప్రాంగణంలో రైతు కుల సంఘ గౌరవ అధ్యక్షులు బి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు కుల సంఘ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని 23 పంచాయితీలకు గాను ప్రతి పంచాయతీకి రైతు కుల సంఘం తరఫున త్వరలో అధ్యక్ష,కార్యదర్శులను రైతుల సమక్షంలో ఎన్నిక జరిపి ప్రమాణస్వీకారం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి సభ్యులు బి రమేష్, మండల రైతు కుల సంఘ అధ్యక్షులు పండి దేవేంద్ర, జన్నెల వరప్రసాద్, మొగిలిపురి సింహాచలపతి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

త్వరలో ఇండస్ట్రీయల్ పార్కు ప్రారంభం : మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-పలాస : మండలం రామక్రిష్టాపురం సమీపంలో త్వరలో కొత్త ఇండస్ట్రీయల్ పార్కును ప్రారంభిస్తామని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఆదివారం పలాస ప్రగతి భవనంలో ఎపిఐఐసి జోనల్ మేనేజర్ ఏతిరాజులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ఇది వరకే రెవిన్యూ అధికారుల నుంచి ఇండస్ట్రీయల్ ఎస్టేట్ వారికి భూమి మంజూరు చేయడం జరిగిందని, దానిని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు త్వరలో కేటాయించడానికి కార్యక్రమం రూపొందిస్తున్నామని తెలిపారు. దీనిని నూతన పారిశ్రామిక వేత్తలకు ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్‌కుమార్, పలాస క్యాష్యూ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ సభ్యులు మల్లా సురేష్, కె.వి.శివకృష్ణ, పి.రవికాంత్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్ సభ్యులు ఎం.రామేశ్వరరావు, సుధాకర్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

మండల టీడీపీ అధ్యక్షులపై హత్యాయత్నం

విశాలాంధ్ర-పలాస : పలాస మండలం టీడీపీ అధ్యక్షులు కుత్తుం లక్ష్మణరావుపై ఆదివారం రామక్రిష్టాపురం గ్రామ సమీపంలో హత్యాయత్నం జరిగింది. దుండగులు అతని కారును ధ్వంసం చేశారు. స్థానికులు సంఘటన స్థలానికి చేరుకోవడంతో సోంపేట వైపు వెళ్లే బస్సు ఎక్కి పరారీ అయినట్లు సమాచారం. గాయపడిన లక్ష్మణరావును స్థానికులు చికిత్స కోసం పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా, టీడీపీ నాయకులు లొడగల కామేష్‌యాదవ్, వజ్జ బాబూరావు, విఠల్, గురిటి సూర్యనారాయణ, మల్లా శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి వసంతస్వామిలు ఆసుపత్రికి చేరుకొని లక్ష్మణ్‌ను పరామర్శించి జరిగిన హత్యాయత్నంపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా గౌతు శిరీషా మాట్లాడుతూ నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి నిరసనగా ఆసుపత్రి వద్ద బైఠాయించారు.

వైసీపీ రాక్షస పాలన పోవాలి... టీడీపీ అధికారంలోకి రావాలి

విశాలాంధ్ర-కాశీబుగ్గ : వైసీపీ రాక్షస పాలన పోవాలని, నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో టీడీపీ అధికారంలోకి రావాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా అన్నారు. ఆదివారం అల్లుకోల పంచాయతీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్నారని, వైసీపీ హయాంలో అన్ని రకాలు నిత్యవసర ధరలు, పన్నులు పెంచేశారని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, మద్యపానం విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని అన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయాలని ఖంకణం కట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో వజ్జ బాబూరావు, విఠల్, గంగారాం, కుర్మారావు, పోలయ్య, బి.రాజు, మోహనరావు, పాపారావు, యాధగిరి, నాయకరావు, పైల సూర్యనారాయణ, శాంతమ్మ, ధనుంజయ, విజయ్, అరియాపల్లి ప్రభుదాస్‌లు పాల్గొన్నారు.

ప్రపంచస్థాయిలో శ్రీశ్రీ కళావేదిక సాహితీ ఉత్సవాలు

- మంత్రి ధర్మాన ప్రసాదరావు
- తిరుపతిలో 48 గంటల కార్యక్రమాలు
- పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎంపీపీ

విశాలాంధ్ర-రణస్థలం : శ్రీశ్రీ కళావేదిక, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న సాహితీ బ్రహ్మోత్సవాలకు ప్రపంచ స్థాయి గుర్తింపు రావాలని రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు అభిలషించారు. ఆదివారం రణస్థలంలో మంత్రి ధర్మానతో పాటు విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల శాసనసభ సభ్యులు గొర్లె కిరణ్ కుమార్, ఎంపీపీ పిన్నింటి రజనీ సాయి కుమార్, జడ్పీటీసీ టి.సీతారాం, ఎంపీడీఓ ధనుంజయరావు, ఎస్సై రాజేష్ పోస్టర్ ఆవిష్కరించారు. మహిళా పోలీసుగా విధులు నిర్వర్తిస్తు సాహిత్యం పై మక్కువతో రచనలు చేస్తున్న శ్రీశ్రీ కళావేదిక జాతీయ మీడియా ప్రతినిధి అమ్మోజి.బమ్మిడిని కొనియాడారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించడం అభినందనీయం అన్నారు. ఎమ్మెల్యే గొర్లె కిరణ్ మాట్లాడుతూ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ రచించిన రెండు పుస్తకాలను ఆవిష్కరించానని, సమాజాహితమైన రచనలు చేస్తున్నారన్నారు. ఎంపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న 2000 మందిని ఒకే వేదికపైకి తీసుకొచ్చి కళా ప్రదార్శనలు చేయడం, వారిని సత్కరించడం గొప్ప విషయం అన్నారు. ప్రోగ్రాం కన్వీనర్, శ్రీశ్రీ కళా వేదిక అధికార ప్రతినిధి గుత్తా హరి సర్వోత్తమ నాయుడు, కో ఆర్డినేటర్ కొల్లి రమావతి, మహిళా అధ్యక్షురాలు చిట్టి సిద్ధ లలిత సేవలను ప్రశంసించారు. సాహిత్యం రంగంలో రాణిస్తున్న శ్రీశ్రీ కళావేదిక కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయడం మంచి విషయం అన్నారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు రాము నాయుడు, రాజీ నాయుడు, శంకర్ రావు, గణపతి తదితరులు పాల్గొన్నారు.

- రిజిస్ట్రేషన్ చేసుకున్న అందరికీ ఆహ్వానం...

సంస్థ జాతీయ మీడియా ప్రతినిధి అమ్మోజి. బమ్మిడి మాట్లాడుతూ తిరుపతిలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో నిర్వహిస్తున్న సాహితీ బ్రహ్మోత్సవాలకు 2000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. వీరి అందరికీ కో-ఆర్డినెటర్స్ ఆహ్వానపత్రాలు పంపించారని తెలిపారు. ఏదైనా కారణం వల్ల ఆహ్వానపత్రం అందకపోయినా రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరు తమ కలను ప్రదర్శించవచ్చని తెలిపారు. పాల్గొన్నవారికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా సమయం కేటాయించమన్నారు. అందరికీ ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించామన్నారు. ప్రతి ఒక్కరికీ ముఖ్య అతిధులచేతులమీదుగా ఘన సన్మానం చేస్తామని తెలిపారు.

జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షలో జస్మిత ప్రధాన్‌కు మొదటి స్థానం

విశాలాంధ్ర-కవిటి : జిల్లాలో ఒడియా మాధ్యమం చదువుతున్న 5వ తరగతి విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (ఆపోటా) ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి మేధా సమ్మాన్ ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని సహలాలవుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలానికి చెందిన 69 మంది ఒడియా విద్యార్థులు మేధా సమ్మాన్ ప్రతిభ పరీక్షలో పాల్గొన్నట్లు ఆపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దొలాయి తెలిపారు. ఈ పరీక్షల్లో మొదటి స్థానం జస్మిత ప్రధాన్, ద్వితీయ స్థానం గొనియా తేజేష్ కుమార్, తృతీయ స్థానం కన్ను పూజ సొంతం చేసుకున్నారు. వారికి మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలతో పాటు షీల్డ్ లు అందజేశారు. ఈ భాహుమతులను కవిటి జిల్లా పరిషత్ ఒరియా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగరాజ్ ప్రసాద్ పట్నాయక్ ఆర్థిక సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ప్రమోద్ కుమార్ పాడి,ముఖ్యఅతిథిగా మాణిక్యపురం జడ్పీహెచ్ఎస్ ఒడియా ఉపాధ్యాయులు కృష్ణారావు,అపోటా కమిటీ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి,ఒడియా ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పాలకులు ఎన్ని కుట్రలు చేసినా చివరికి పోరాటాలదే విజయం

సీపీఐ సీనియర్ జిల్లా నాయకులు సనపల నర్సింహులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: పాలకులు ఎన్ని కుట్రలు చేసినా పోరాటాలతో మన హక్కుల సాధన జరుగుతుందని చివరకు పోరాటాల దే విజయం అని సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు సనపల నర్సింహులు అన్నారు. అమరావతి నుంచి శ్రీకాకుళం చేరుకున్న అమరావతి రైతుల రథయాత్రకు ఆదివారం సీపీఐ శ్రేణులు స్వాగతం పలికాయి. ఈసందర్భంగా నర్సింహులు దేశ చరిత్రలో అమరావతి రైతుల ఉద్యమం నిల్చిపోతుందని, పాలకులు ఎన్ని అడ్డంకులు పెట్టినా చివరకు రైతులదే విజయమని అన్నారు. శ్రీకాకుళం చేరుకున్న అమరావతి రైతులు చేస్తున్న పోరాటానికి మంచి ఫలితాలు వస్తాయని, రాష్ట్ర ప్రజల ఆశీస్సులు ఈ ఉద్యమానికి పూర్తిగా ఉన్నాయన్నారు. రాజధాని నిర్మాణం కోసం భూములు ఇచ్చి మీరు చేసిన త్యాగం వృధాగా పోదనిఅన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పులు సరిచేసుకొని రాజధాని అమరావతి ఒక్కటే ఉంచాలని తక్షణమే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం నగరం, పరిచర ప్రాంతాల ప్రజలువచ్చి ఉద్యమ రైతులకు అభినందించారు. ఈ కార్యక్రమం లో అమరావతి రైతు జేఏసీ నాయకులు రాయపాటి శైలజ, కాటా అప్పారావు, కే. సతీష్ చంద్ర, సునీతా గోవిందమ్మ, టీడీపీ నాయకులు కలిశట్టి అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని 5 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేటి నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ధనంజయం మజ్జి తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 146 మంది విద్యార్థులు, బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 273 మంది విద్యార్థులు, రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 224 మంది విద్యార్థులు, బెలగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 225 మంది విద్యార్థులు, ఎస్.వి.జె కవిటిలో 155 మంది విద్యార్థులు మొత్తం 5 కేంద్రాలలో 1023 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు.

జలంత్ర పోలమ్మతల్లికి వెండి కిరీటం బహుకరణ

విశాలాంధ్ర-సోంపేట : సోంపేటకు చెందిన ఓ భక్తుడు వూనా మనోజ్ దంపతులు పట్టణంలోని శ్రీశయన వీధిలో వెలసిన శ్రీజలంత్ర పోలమ్మతల్లికి 900 గ్రాములు విలువైన వెండి కిరీటాన్ని ఆదివారం బహూకరించారు. దీని విలువ సుమారు 80 వేల రూపాయలు ఉంటుంది. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ దాత మనోజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బహుకరణ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గేదెల బాబ్జీ, పిట్ట రవి, పిట్ట గోపాల్, పిట్ట వాసు, గేదెల హేమసుందర్, తోట సంతోష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-ఆమదాలవలస: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని ఆర్టిఐ రక్షణ వేదిక జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గివలస రాంప్రసాద్ అన్నారు. ఆమదా లవలస మండలం చిట్టివలస గ్రామంలో ప్రోగ్రాం ఆఫీసర్ జె. రవిబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరం ఆరవ రోజు కార్యక్రమంలో భాగంగా సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని దీని కోసం అన్ని విషయాల పైన అవగాహన పెంపొందించు కోవాలని అన్నారు. ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన సమాచారం పొందేందుకు సమాచార హక్కు చట్టం ఎంతో ఉపయో గపడుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆముదాల వలస ఎన్ఎస్ఎస్ విభాగం ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరంలో ముఖ్యఅతిథిగా రాంప్రసాద్ పాల్గొని మాట్లాడారు.మధ్యాహ్నం కార్యక్రమంలో భాగంగా పల్లె తేజలక్ష్మి రోటరీ క్లబ్ సెక్రటరీ మహిళా సాధికారత అనే అంశంపై అవగాహన కల్పించి, వాలంటీర్లకు చర్చా వేదిక నిర్వహించడం జరిగింది. ఆమె ప్రసంగిస్తూ మహిళా సాధికారత అనేది మహిళల దృక్కోణాలను అంగీకరించడం వాటిని వెతకడానికి ప్రయత్నం చేయడం మరియు విద్య, అవగాహన, అక్షరాస్యత మరియు శిక్షణల ద్వారా మహిళల స్థితిని పెంచడం వంటి అనేక సమస్యల ద్వారా జీవితాన్ని నిర్ణయించే నిర్ణయాలు తీసుకోవడానికి మహిళలను సన్నద్ధం చేయాలని సూచించారు. అంతేకాకుండా సమాజంలో మహిళలు పురుషులు సమానమైన గౌరవాన్ని స్థితిని పొందగలగాలి వారు పొందగలిగే ప్రతి అవకాశాన్ని అందించాలి ప్రతి నిర్ణయంలో మహిళలకు సమానమైన స్థితిని కలిగించాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్టివలస గ్రామ ప్రజలు వాలంటీర్లు విరివిగ పాల్గొన్నారు.

దామోదరపురం రోడ్డు అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-సోంపేట : మండలం గొల్లవూరు పంచాయతీ దామోదరపురం గ్రామానికి ప్రధాన రహదారి లేక అధ్వాన్నంగా ఉన్న రోడ్డును జెడ్పీటిసి తడక యశోద, వైసిపి మండల కన్వీనర్ తడక జోగారావు ఆదివారం పరిశీలించారు. ఈ రహదారిపై నడవడానికి గ్రామస్తులు చాలా ఇబ్బందికరంగా ఉందని చెప్పడంతో ఈ రహదారి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో గల పలు సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో టి.శాసనం మాజీ సర్పంచ్ గోపాలకృష్ణ, దున్న మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి ఆపరేషన్ కోసం స్వచ్ఛంద సంస్థల చేయూత

విశాలాంధ్ర-కంచిలి : మండలంలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన లండ యోగేంద్ర అనే ఐదేళ్ల బాబు క్యాన్సర్ తో బాధపడుతున సంగతి తెలిసిందే. నిరుపేద కుటుంబం కావడంతో అతడి ఆపరేషన్ కోసం తల్లిదండ్రులు చేయూత అందించే వ్యక్తుల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు స్వచ్ఛంద సంస్థలు, యువత తమవంతు సహకారాన్ని అందజేస్తూనే ఉన్నారు. ఈమేరకు ఆదివారం ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు రూ. 20వేల అధిక సాయాన్ని బాలుడు తల్లిదండ్రులకు అందజేశారు. అలాగే పవనపుత్ర సేవా సంస్థ సభ్యులు రూ. 12 వేలు, అంపురం గ్రామానికి చెందిన యువకులు రూ. 11500లు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయా స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధులు సిహెచ్ వెంకట్రావు, నర్త సోమేశ్వరరావు, బి కాంతారావు, ఎన్ జగ్గయ్య, కృష్ణమూర్తి రౌలో, మనీ, పుష్ప, ఎం భాస్కరరావు, కే పాల్గొన్న రావు, తారకేశ్వరరావు, కూర్మారావు, కేశవరావు, హేమరాజు, సంతోష్, సూర్యనారాయణ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి తైక్వాండో పోటోల్లో అద్వితీయ ప్రదర్శన

ద్వితీయ స్థానం సాధించిన జిల్లా క్రీడాకారుడు ఆకుల ప్రశాంత్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లా క్రీడాకారుడు అద్భుతమైన ప్రదర్శన కనబరచి రజిత పథకాన్ని సొంతం చేసుకున్నాడు. రాజస్థాన్ రాష్ట్రంలో కోట విశ్వాలయం వేదికగా గత నెల 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగిన జాతీయస్థాయి సబ్ జూనియర్ తైక్వాండో పోటీల్లో బాలికల విభాగంలో దువ్వ త్రివేణి, పెద్దిన యషిత, క్యాడెట్ బాలుర విభాగంలో ఆకుల ప్రశాంత్, తాన్ని ఢిల్లీశ్వరరావు, జి.హిమచందన్, గొర్లె రిత్విక్ పాల్గొని ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చారు. శ్రీకాకుళం నగరం హయతినగరం రెల్లివీధికి చెందిన ఆకుల ప్రశాంత్ సబ్ జూనియర్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున జిల్లా నుండి ప్రాతినిత్యం వహించాడు. పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు శ్రీకాకుళం జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమర భాస్కరరావు శనివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 8 పతకాలు రావడం ఇదే తొలిసారి. వీటిలో ఒక స్వర్ణం, రెండు రజితాలు, 5 కాంస్య పత కాలను క్రీడాకారులు సాధించారు. ఈ సందర్భంగా విజేతలను శిక్షకులు భాస్కరరావులను న్యూ ఏపీ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.అచ్యుత రెడ్డి, శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖ అధికారి గార పగడాలమ్మ, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎంవి రమణ,ఎం.సాంబమూర్తి, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ముఖ్య సలహాదారు పెంకి సుందరరావు, వుషూ అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి శివకుమార్, తదితరులు అభినందించారు.

ఆదిత్యుని దర్శించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర-అరసవల్లి : ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ గిరిజన కార్పొరేటివ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్ కుమార్ (ఐఐఎస్), మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ కమిషనర్ అట్టాడ సిరి (ఐఎఎస్), విజయనగరం జిల్లా, నెల్లిమర్ల శాసనసభ్యులు బడ్డుకొండ అప్పల నాయుడు లు వేరువేరుగా దేవాలయంనకు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఘనంగా స్వాగతం పలికారు. ఆలయం అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం ఆలయ అనివెట్టి మండపంలో శ్రీ స్వామివారి జ్ఞాపికలను ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ సూపరింటెం డెంట్ కె. వెంకటేశ్వర రావు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇదేం కర్మ కార్యక్రమంలో కూన రవికుమార్‌కు నీరాజనాలు

- బాబాయిని చంపించిన వ్యక్తిని గెలిపిస్తారా...?
- నిద్రాహారాలు మాని అభివృద్ధి చేసిన చంద్రబాబును సీఎం చేస్తారా...

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలోని చిన్న కాగితాపల్లి పంచాయతీలో కాగిత పెల్లి, శాస్త్రుల పేట, లొద్దల కాగిత పెల్లి గ్రామాల్లో ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ ఇంచార్జ్ రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్య, పేదరికం, ఆర్థిక అసమానతలు వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ప్రజలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వారు పడుతున్న ఇబ్బందులు గూర్చి రవికుమార్ కి తెలియజేశారు. మొదట గ్రామాల్లో హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈసారి తప్పకుండా సైకిల్ గుర్తుకు ఓటేస్తామని, చంద్రబాబుని సీఎం చేసే వరకు మీతో పాటు పోరాటం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో టీడిపి రాష్ట్ర కార్యదర్శి సివ్వాలా సూర్య నారాయణ, మండల అధ్యక్షులు అంబాల రాంబాబు, జడ్పిటిసి అభ్యర్థి నందివాడ గోవిందరావు, పల్లి సురేష్, కొర్ను సూర్యనారాయణ, లాగేటి పూర్ణ రావు, చిన్నాల అప్పారావు, గురువు తిరుమలరావు, మీసాల రామారావు, కందుల వెంకటరమణ, రావాడ నాగభూషణరావు, గుర్రాల చిన్నబాబు, ఎండ రామారావు, ఎచ్చెర్ల తవుడు, కూన సంజీవి మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మహిళల పక్షపాతి సీఎం జగన్ : మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-పలాస : మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి అని, వైసీపీ ప్రభుత్వంలో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని, ప్రతి సంక్షేమ పథకాలు వారి పేరుతోనే జమ చేస్తున్నారని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మూడో విడత వైఎస్ఆర్ అసరాకు సంబంధించి ఆదివారం కాశీబుగ్గ సంత మైదానంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు చాలా హామీలు ఇస్తారని, వాటిని నెరవేర్చ లేకపోతారని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి చూపించారని అన్నారు. పాదయాత్రలో భాగంగా డ్వాక్రా సంఘం మహిళల రుణాలను మాఫీ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం వైఎస్ఆర్ అసరా పథకం ద్వారా డ్వాక్రా రుణాలు మాఫీ మూడు విడతలుగా చేసి చూపించారని, మరో విడతలో వారి రుణాలు మాఫీ అవుతాయని అన్నారు. విద్యార్థుల చదువు కోసం అమ్మఒడి, గోరుముద్ద, మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫాం, బ్యాగులు, బూటులు, పుస్తకాలు వంటి అనేక పథకాలు ప్రవేశ పెట్టి విద్యార్థుల భవిష్యత్‌కు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి బాటలు వేశారని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, వారి ఖర్చులను జగన్మోహనరెడ్డి ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. యువతులకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకం కింద పెళ్లి ఖర్చులు ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో జగన్‌కు మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిషనర్ రాజగోపాల్, వైసీపీ నాయకులు హనుమంతు వెంకటరావు, భవానీ, బుజ్జిలు పాల్గొన్నారు.

జంగిల్ క్లియరెన్స్ పనులు చేయకుండా బిల్లులు తీసుకున్న ఆర్ అండ్ బి

మండల పరిషత్ సమావేశంలో ఎంపీపీ ధ్వజం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఉమిలాడ నుంచి వనవిష్ణుపురం వరకు ఉన్న రహదారిలో ఆర్ అండ్ బి శాఖ ఏఈ సరోజ జంగిల్ క్లియరెన్స్ పనులు చేయకుండానే బిల్లులు చేశారని, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు ధ్వజమెత్తారు. ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు అధ్యక్షత న మండల సర్వసభ్య సమావేశం ఎంపిడిఓ కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిలోమీటర్ కు 20 వేల రూపాయలు చొప్పున, 1,40,000 రూపాయలు బిల్లులు డ్రా చేస్తారని, పనిచేయకుండా ఎలా బిల్లులు చెల్లించాలని సమావేశానికి హాజరయిన . ఆర్ అండ్ బి ఏ ఈ సతీష్ కుమార్ ను ప్రశ్నించారు. ఆ పనికి సంబంధించి జేఈ సరోజ చూస్తున్నారని నాకు సంబంధం లేదని ఆయన జవాబు ఇచ్చారు. అలాగే సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి గురుమూర్తి రోగులకు అందుబాటులో ఉండడం లేదని, సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ అప్పారావు, ఎంపీటీసీ ధూబ లక్ష్మీ వేణుగోపాల్ రాజ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే లింగుడు పంచాయతీ ఎం సున్నపల్లి గ్రామంలో, పాఠశాల శిధిలావస్థకుచేరడంతో, వేరే చోట పాఠశాల నడుపుతున్నారని ఎంపిటిసి, వైస్ ఎంపీపీ నక్కనక్క చింతామణి భీమారావు అధికారులు దృష్టిలో ఉంచారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లు, ఆయాలు ప్రభుత్వం ఇస్తున్న సరుకులను సరిగ్గా పిల్లలకి అందించడం లేదని సర్పంచులు జోగి రాములమ్మ, ఎన్ని మన్మధరావు, కోత ఇందిరా లు సభ దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే ప్రభుత్వ కార్యక్రమాలు తమకు తెలియజేయడం లేదని ఎంపీటీసీ సూరాడ రాజారావు, సర్పంచ్ బుడ్డ మోహన్ రెడ్డి, తో పాటు పలువురు ఐసిడిఎస్ పిఓ శోభారాణి ని నిలదీశారు. గృహ నిర్మాణాలకు సంబంధించి బిల్లులు వెంటనే చెల్లించాలని జడ్పిటిసి పాలవసంపరెడ్డి గృహ నిర్మాణ శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ,వైస్ ఎంపిపి పొందల తులసమ్మ రామకృష్ణ, ఎంపిడిఓ జి.ఉమాసుందరి, తహశీల్దార్ కె చలమయ్య,, యం ఈ ఓ చిన్నవాడు, ఎంపీటీసీలు, సర్పంచులు, కింది స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-మందస: కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం గ్రామానికి చెందిన లండ బుసయ్య 4ఏళ్ల కుమారుడు యుగంధర్ క్యాన్సర్‌తో బాధ పడుతున్నారు. క్యాన్సర్ వైద్యం కోసం 25 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిసి ఆ కుటుంబంకు ఏం చేయాలో దీనస్థితిలోకి వెళ్లిపోయింది. ఈవిషయం తెలుసుకున్న పవన్ పుత్ర సేవా సంస్థ సభ్యులు చిన్నారి వైద్యం కోసం 12వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయం కొంత వరకు ఉపయోగ పడుతుందన్నారు. దాతలు స్పందించి బాబు వైద్యం కోసం సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మజ్జి భాస్కరరావు, అధ్యక్షులు కొల్లి పల్గుణరావు, జాయింట్ సెక్రటరీ రుంకు తారకేశ్వరరావు, ఇసుకపాలెం సర్పంచ్ బైపల్లి ఈశ్వరరావు, సంస్థ సభ్యులు డొక్కరి సోమేశ్వరరావు, మార్పు హర్ష రవి,గోపాలక్రిష్ణ, కొయ్యల మోహన్, కూర్మారావు, మోహనరావు, ప్రదీప్‌లు పాల్గొన్నారు.

అనారోగ్యంతో సాయిరాజ్ అనుచరుడు మృతి

- అభిమాని పాడి మోస్తూ కన్నీటి పర్యంతమైన సాయిరాజ్

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బెజ్జిపుట్టుగ పంచాయతీ పెద్దకర్రీవానిపాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త, సాయిరాజ్ అనుచరుడు కర్రీ జగదీష్(50) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. అనుచరుడి మరణ వార్త విన్న ఇచ్చాపురం నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే పిరియ సాయిరాజ్ హుటాహుటిన పెద్దకర్రీవానిపాలెంలో జగదీష్ నివాసానికి చేరుకున్నారు. తాను వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేరినప్పుడు మొదటిగా తన వెంట నడుస్తూ పార్టీ బలోపేతానికి జగదీష్ కృషి చేశాడని కన్నీటి పర్యంతమయ్యారు. దహన సంస్కారాలు వరకు దగ్గరుండి స్థానిక సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి తో కలిసి అనుచరుడి పాడి మోశారు. కర్రి జగదీష్ మృతి చెందడం చాలా బాధాకరమని తనతో పాటుగా మొట్టమొదటిసారిగా పార్టీలో చేరి గత దశాబ్ది కాలం పైబడి పార్టీ అభివృద్ధి కోసం జగదీష్ చేసిన కృషి ఎనలేనిదని తాను మంచి మిత్రుని కోల్పోయానని సాయిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందేటప్పుడు జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ మెరుగైన వైద్య సేవల కోసం తనవంతుగా కృషి చేసినప్పటికీ జగదీష్ మన మధ్య లేకపోవడం జీర్ణించుకోలేనటువంటి విషయమని అన్నారు. జగదీష్ ఇక లేడంటూ పెద్దకర్రివానిపాలెం గ్రామం తో పాటుగా చుట్టుపక్క తీర ప్రాంత గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేయడంతో ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలుముకున్నాయి.

విత్తన గుళికలు తయారీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : మండలం బెండివాని పేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు విత్తనాలను విత్తన గుళికలుగా మార్చే విధానంపై అవగాహన కల్పించారు. దీనినే సీడ్ పెళ్ళటైజేషన్ అంటారని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలియజేశారు. విత్తన గుళికలు తయారీలో బీజామృతం, బంకుమట్టి, ఘనజీవామృతం, బూడిద ను ఉపయోగిస్తారని, ఈ విధంగా విత్తన గుళికలను తయారు చేసుకుని పూర్తిగా పొలాల్లో నీరు అందుబాటులో లేనప్పుడు, వర్షాలు పడకముందు రైతులు విత్తన గుళికలను పొలాల్లో వేసుకోవడం ద్వారా విత్తనాలు పాడవకుండా ఉంటాయన్నారు. ఈ విధంగా రైతులు ప్రకృతి సాగులో పంటలను పెట్టుబడి ఏమీ లేకుండా పండించవచ్చన్నారు. అలాగే విత్తన గుళికలో రైతులు పొలాల్లో వేసుకున్న తర్వాత దానిపైన పంట వ్యర్థాలను ఆచ్ఛాదనగా చేసుకుని వాటి పై జీవామృతం పిచికారి చేయడం వలన విత్తనాలు మొలక శాతం పూర్తిగా వస్తాయని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది భాస్కర్, కల్పన, ఈశ్వర్‌లు రైతులకు వివరించారు.

నేటి నుండి చైత్ర పౌర్ణమి ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని కుసుంపురం గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి వారి చైత్ర పౌర్ణమి ఉత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు, గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం నుండి బుధవారం వరకు మూడు రోజులపాటు చైత్ర పౌర్ణమి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సోమవారం బల్లి పుట్టుగ స్టూడెంట్స్ యూత్ ధర్మశాస్త్ర అకాడమీ వారిచే మద్ది మణికంఠ పర్యవేక్షణలో జానపద నృత్యాలు,క్లాసికల్ డాన్స్,మంగళవారం తాడేపల్లిగూడెం కు చెందిన కె శారద భాగవతారిణి చే హరికథ,బుధవారం రాత్రి స్వామి వారి ఊరేగింపు అనంతరం బొరివంక గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీనరసింహ భక్త మండలి వారిచే భక్త ప్రహ్లాద నృత్య నాటిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అమరావతి కవితల పుస్తకం ఆవిష్కరణ

విశాలాంధ్ర-అరసవల్లి : ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండ పట్టణానికి చెందిన విశ్రాంత లైబ్రేరియన్ కనకపాటి చౌదరి నాయుడు రచించిన అమరావతి కవితల పుస్తకాన్ని ఆదివారం అమరావతి రైతులు జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. అమరావతి నుంచి అరసవల్లికి రాజధాని రైతులు చేపట్టిన రథయాత్రకు ఉమ్మడి జిల్లా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ఆధ్వర్యంలో రథయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమరావతి రైతుల పోరాటం రాష్ట్ర ప్రయోజనాల కోసం వారి చేసిన త్యాగం మరువలేనిదని అప్పలనాయుడు అన్నారు. అమరావతి రైతులపై కవితల పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత కె. చౌదరి నాయుడుతోపాటు ఏపీ రైతు సంఘం నాయకులు పి. రామినాయుడు, వి. కూర్మారావు, అమరావతి రైతు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టల అదివారం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఏసుక్రీస్తు ఏరుషలేము జయప్రవేశం చేసిన రోజును మట్టల ఆధివారంగా పిలుపుస్తారు. యూదా ప్రజలు అతిప్రాచీనమైన సంస్కృతి కలిగిన వారిగా ఎరూషలేంలో జయప్రవేశం చేసిన ఏసుప్రభువుకు అక్కడ ప్రజలు నాడు ఆహ్వానం పలికిన విధానాన్ని ఆయా సంస్కృతి ద్వారా జరుగుతున్న మట్టల ఆదివారాన్ని ఆదివారం ఉదయం తెలుగు బాప్టిస్ట్ చర్చి వారు నిర్వహించారు. ఉదయం భారీ జయప్రవేశ ర్యాలీతో మొదలై ఇలిసిపురం జంక్షన్ మీదుగా సరస్వతీ థియేటర్, సూర్యమహల్ జంక్షన్, జీటీ రోడ్డు మీదుగా బాప్టిస్ట్ చర్చికి క్రైస్తవులు చేరుకున్నారు. ఈ సందర్భంగా దావీదు కుమారుడుకి జయం జయమంటూ స్తుతిని పాడారు. గుడ్‌ఫ్రైడే, ఇస్టర్‌కు ముందువచ్చే ఆదివారాన్ని ఇలా ఘనంగా జరుపుకోవడం అనేక మంది ప్రజలు చూసి సంఘీభావం తెలుపుతూ ఏసుప్రభువును స్తుతించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణీయమైన పలు క్రైస్తవ ఉజ్జీవ గీతాలను పాస్టర్‌లు, సంఘ పెద్దలు, విశ్వాసులు పాడారు. ఈ కార్యక్రమంలో సంఘకాపరులు డా.రెవ.జాకబ్ అధికారి, రెవ. శామ్‌సన్, డీఎల్‌బీఎల్‌కుమార్, సంఘ కార్యవర్గం, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి

- జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్

విశాలాంధ్ర-కవిటి : ఆలయాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియ విజయ సాయిరాజ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని బల్లిపుట్టుగ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ప్రాంగణంలో 5లక్షల రూపాయలు జిల్లాపరిషత్ నిధులతో దేవాలయ మండపం నిర్మాణంనకు జెడ్ పి చైర్ పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ చేతులు మీదుగా ఎమ్మెల్సీ నర్తు రామారావు, స్థానిక సర్పంచ్ శ్రీకన్య రజనీకుమార్ దళాయితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజు సాహు,కవిటి మేజర్ పంచాయతి సర్పంచ్ పూడి లక్ష్మణరావు, బి.జీ.పుట్టుగ సర్పంచ్ బద్రి ప్రకాష్, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, మాజీ ఎంపీపీ పిఎం తిలక్, జల్లు యుగంధర్, పిన్నింటి జయరాం, మనోహర్ దోలాయి, వజ్జ ప్రసాద్, మార్పు వెంకటేష్, గ్రామస్తులు, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అధికారుల తీరుతో తిరోగమనంలో విద్యారంగం

- రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయు) నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అగమ్యగోచరంగా ఉందని, కిందిస్థాయి,అధికార స్థాయి సిబ్బంది మధ్య సమన్వయ లోపంతో విద్యారంగం తిరోగమన దిశగా పయనిస్తుందని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయు జిల్లా అధ్యక్షులు పడాల తమ్మినాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌వీరమణమూర్తి, రాష్ట్ర అధనపు ప్రధాన కార్యదర్శి పేడాడ ప్రభాకరరావులు అన్నారు. ఆదివారం స్థానిక ఎన్ఆర్ దాసరి క్రాంతి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారుల హడావిడి నిర్ణయాలు రాజకీయ పర్యటనలు తలపించేలా అధికారుల హడావిడి పర్యవేక్షణతో సస్పెండ్‌లు, షోకాజ్ నోటీసులతో ఉపాధ్యా యులను గందరగోళం సృష్టించి మానసికంగా అశాంతిని కలిగిస్తున్నారని అన్నారు. ఈ విధానాలతో, రాష్ట్రంలో పాలకపక్షం ఉదాసీనవైఖరితో విద్యారంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని వాపోయారు. హేతుబద్ధీ కరణ ఉత్తర్వుల పేరుతో జీవో117 తరువాత అసమర్థ ఉత్తర్వుల పరంపర కొనసాగి ఉపాధ్యాయులను భయాందోళనకు గురిచేసి న్యాయం కోసం కోర్టులకు వెళ్లే పరిస్థితి దాపురిందని, ఏమి చేయలేక విద్యారంగం తిరోగమనం దిశగా పయనిస్తుందన్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం పేరుతో ప్రాథమిక తరగతులను మాధ్యమిక పాఠశాలల్లో విలీనం చేసి ఒక స్పష్టత లేక అగమ్యగోచరంగా తయారైందన్నారు. విద్యారంగాన్ని పాలకులు పట్టించుకొని గాడిలోపెట్టాల్సిన అవశ్యకత ఉందని అన్నారు. ఉపాధ్యాయులకు అధనపు పనులు చెప్పకుండా విద్యార్థులకు ఉన్నత విద్య అందించేలా పాలకులు పనిచేయాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యలపై విద్యారంగ బలోపేతానికై ఎస్టీయు ఉమ్మడి పోరాటాలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ పార్టీ కార్యదర్శి కంచరాన తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీ జయంతి సందర్భంగా కవితల పోటీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కవితల పోటీకి అ.ర.సం. శాఖ ఆహ్వానం పలుకుతోందని జిల్లా అరసం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్లి ధర్మారావు, చింతాడ కృష్ణారావులు తెలిపారు. 'ప్రస్తుత సమాజం-తీరుతెన్నులను దృష్టిలో పెట్టుకుని అభ్యుదయ ఆలోచనల సరళితో రచనలను ఆహ్వానిస్తున్నట్లు విజ్ఞప్తి చేశారు. ప్రేమ కవితలు, అశ్లీలతకు తావు లేదని, అభ్యుదయ కవితలను మాత్రమే స్వీకరిస్తామన్నారు. రెండేసి కాపీలను ప్రతి రచయిత పోటీకి పంపవలసి ఉంటుందన్నారు. కవితలను ఏప్రిల్ 25వ తేదీలోగా 'విశాలాంధ్ర బుక్స్‌హౌస్, కేఆరాఫ్ అరసం, రామలక్ష్మణ్ థియేటర్ జంక్షన్, శ్రీకాకుళం అనే చిరునామాకు పంపించాలన్నారు. హామీ పత్రం తప్పనిసరిగా జత చేయాలని, హామీ పత్రం పైన మాత్రమే రచయిత పేరు, చిరునామా ఉండాలన్నారు. విజేతల్కైన ఐదుగురికి నగదు బహుమతులుంటాయని, ఇందులో ప్రథమ బహుమతిగా రూ.2000, ద్వితీయంగా రూ.1500, తృతీయం రూ.1000 లతో పాటు మూడు కన్సొలేషన్ నగదు బహుమతు లుంటాయని, ఒక్కొక్కరికి రూ.500 చొప్పున అందిస్తామని తెలిపారు. ఈ విజేతలకు ఏప్రిల్ 30న శ్రీశ్రీ జయంతి సందర్భంగా సత్కారంతో పాటు ప్రశంసా పత్రాలు అందిస్తామని, విజేతల పేర్లు ఆరోజే ప్రకటిస్తామని, రచయితలందరూ ఆనాడు హాజరై తమ రచనలను వేదికపై చదివి వినిపించ వలసి ఉంటుందన్నారు. సమావేశం 30వ తేదీన ఉదయం 10 గంటలకు సీపీఐ కార్యాలయం (క్రాంతి భవన్) రామలక్ష్మణ్ సినిమా థియేటర్ జంక్షన్‌లో జరగనుందని, అరసం సభ్యులు, శ్రీశ్రీ అభిమానులు, కవులు, రచయితలు హాజరు కావల్సిందింగా నల్లి ధర్మారావు, చింతాడ కృష్ణారావులు ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వివరాలకు 80086 79666 సెల్ నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

మేధా సన్మాన్ పరీక్షకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం బేసిరామచంద్రాపురం ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన మేధాసన్మాన్ ప్రతిభ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. ఆంధ్రప్రదేశ్ ఒరియా టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పరీక్షకు మండల విద్యాశాధికారి ఎస్.జోరాదు హాజరై మాట్లాడారు. ఇటువంటి పరీక్షల వలన పోటీ పరీక్షలపై అవగాహన పెరుగుతుందని అన్నారు. పది మండలాల్లో ప్రతిభా పోటీల్లో ఒరియా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఒరియా డిఐ దుర్గా ప్రసాద్ చౌదరి, అపోటా ప్రతినిధులు గోవిందరాజు, కార్యదర్శి గణపతిసాహు, బుద్దాన శ్రీకృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వసుంధరలో జడ్డమ్మతల్లి పండగలు

విశాలాంధ్ర-మెళియాపుట్టి : మండలంలో గల వసుంధర గ్రామంలో జడ్డమ్మతల్లి పండుగలను గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. మార్చి 31వ తేదీ నుంచి ఐదో తేదీ వరకు జరగనున్నాయని గ్రామస్తుల ద్వారా తెలుస్తుంది. నేడు ఆదివారం కావడంతో బంధువులు, స్నేహితుల రాకపోకలతో గ్రామంలో కలకలలాడసాగింది. ముందుగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులు మాట్లాడుతూ సుదీర్ఘకాలానికి ఒకసారి అమ్మవారి పండుగలను జరుపుకుంటామని తెలిపారు. గ్రామంలో వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి అందరు సంతోషలతో వర్ధిల్లాలని అమ్మతల్లిని దర్శించుకుని ప్రార్థించినట్లు తెలుపుతున్నారు.

పోటీ పరీక్షలతో ప్రతిభ వెల్లడి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : విద్యార్థి దశలో సరైన నిర్దేశం అవసరమని, భావి తరాల అవసరాలు, వారి ఉన్నతిని దృష్టిలో ఉంచుకుని ఉన్నత లక్ష్యాలు చేరుకోవడానికి తగిన రీతిలో ప్రోత్సాహించాలని ఒడియా డి.ఐ. దుర్గా ప్రసాద్ చౌదరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ ఆదివారం స్థానిక బ్రాహ్మణవీధిలోని ఒడియా మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా స్థాయి మేధా ప్రతిభ పరీక్ష నిర్వహించింది. ఒడియా మైనార్టీ సంఘం ప్రతినిధి సత్యన్నారాయణ పాఢితో కలిసి డి.ఐ పరీక్ష పత్రాలను కాపీలు టీచర్లకు అందించారు. ఈ పరీక్షల్లో ఈదుపసురం మండల పరిషత్ పాఠశాల విద్యార్థులు సివాని బెహరా, జ్ఞాన రంజన్‌లు ప్రథమ ద్వితీయ స్థానాలు పొందగా స్థానిక మున్సిపల్ ఒడియా పాఠశాల విద్యార్థిని పవిత్ర సాహు తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి అతిధులు ధృవీకరణ పత్రాలు, జ్ఞాపికలు అందించారు. ఈకార్యక్రమంలో ఒడియా అధ్యాపకులు పాల్గొన్నారు.

హమ్మయ్య... రోడ్డుపై గోతులు పూడ్చారు

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస పురపాలక సంఘ పరిధిలోని పట్టణ ప్రధాన రహదారిపై ఇటీవల తీసి విడిచిపెట్టిన గోతులను ఎట్టకేలకు పూడ్చారు. విద్యుత్ స్తంభాలు వేసేందుకు కొన్నిచోట్ల, తాగునీటి వాల్వుల మరమ్మతు పేరిట కొన్నిచోట్ల ప్రధాన రహదారిపై గోతులు తవ్వేశారు. ఇటీవల రోడ్లు తవ్వేశారు అన్న శీర్షిక విశాలాంధ్రలో విడివడిన కథనానికి కథనానికి స్పందించిన మున్సిపల్, ఎలక్ట్రికల్ అధికారులు వాటి వద్ద పనులు పూర్తి చేసి గోతులను పూడ్చారు. దీంతో ప్రయాణికులకు కొంత ఊరట కలిగింది. రోడ్డు మధ్యలో ఉన్న బూతులు కారణంగా ప్రయాణికులు నెల రోజులుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు స్పందించిన అధికారులు మరమ్మత్ పనులు పూర్తి చేశారు.

ప్రణాళికబద్ధంగా సమస్యలు పరిష్కారం

యువజన నాయకులు చిరంజీవి నాగు

విశాలాంధ్ర-ఆమదాలవలస : పురపాలక సంఘ పరిధిలోని సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువ జన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు మెట్ట క్కివలస మండల వీధిలో ఆదివారం ఉద యం పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మండల వీధిలో త్రాగు నీరు డ్రైనేజీ తదితర సమస్యలను చిరంజీవి నాగ్ దృష్టికి తీసుకువెళ్లారు. వార్డు సమస్య లను అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన వివరించారు. ప్రాధాన్యతపరంగా సమస్యల పరిష్కారానికి తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రమేష్ కుమార్ వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు కూన రామకృష్ణ, విజయ్, బిట్టు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ గ్రావెల్ క్వారీలో జరిగింది ప్రమాదం కాదు... హత్య!

- పోలీస్, మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోతే స్టేషన్ ముట్టడి
- బాధ్యులందరినీ గుర్తించి కేసులు నమోదు చేయాలి

విశాలాంధ్ర-పొందూరు: మూడురోజులక్రితం వీఆరూడెం కొండపై అక్రమ గ్రావెల్ క్వారీలో విద్యార్థి మృతి ప్రమాదం కాదని హత్యని వైసీపీ మండల అధ్యక్షులు వప్పల రమేష్, జడ్పీటీసీ లోలుగు కాంతారావు, పిఎసిఎస్ అధ్యకులు కొంచాడ రమణమూర్తి అన్నారు. తెలుగుదేశంకు చెందిన నాయకులే ఈ అక్రమక్వారీలు నిర్వహిస్తున్నారని వారి ధనదాహానికి ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థిని ఆ కుటుంబం కోల్పోయిందన్నారు. జరుగుతున్న అక్రమ క్వారీని బయట పెడతానని హెచ్చరించడంతో పథకం ప్రకారమే హత్యచేసారన్నారు .ఈ ప్రేమా దం (హత్యల్లో) ఎన్. మధుతో పాటు సీహెచ్ శ్రీనివాసరావు ఉన్నాడని కాని శ్రీనివాసరావు పేరును పొందూరు పోలీసులు ఎందుకు బయట పెట్టడం లేదని ప్రశ్నించారు. దీనికి కారణమైన భవాన్ క్రాషర్ నిర్వాహకులు ఎవరని ప్రశ్నించారు. బారీస్థాయిలో అక్రమ క్వారీలు జరుగుతుంటే మైనింగ్ అధికారులు ఏమి చేస్తున్నారని ముడుపులు తీసుకుని జరిగిన ఘటనను కప్పిపెడుతున్నారని విమర్శించారు. ప్రమాదం జరిగిన మూడు రోజు లకు మైనింగ్ అధికారులు రావడంతో అంతర్యమేమిటని ప్రశ్నించారు. ప్రమాదానికి కారకులైన అందరిపైనా చర్యలు తీసుకోకుంటే త్వరలోనే మైనింగ్ పొందూరు పోలీస్ స్టేషన్లను ముట్టడించి ఉద్యమం చేస్తామని బాధిత కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు గుడ్ల మోహనరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బి. సునీల్, పొందూరు సర్పంచ్ ఆర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సొండి కుల సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర-టెక్కలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సొండి కుల సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యవర్గ సమావేశం అధ్యక్షులు రత్నాల కాశీ విశ్వనాథ చౌదరి ఆధ్వర్యంలో ఆదివారం టెక్కలి డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సొండికులస్తుల వివిధ సమస్యల గూర్చి చర్చించారు. ఈ సమావేశంలో కాశీ విశ్వనాథ చౌదరి మాట్లాడుతూ ముఖ్యంగా సొండి కులం యొక్క కులవృత్తి సారా వ్యాపారం అని ఏ వృత్తికి లేని నిషేధం సొండి కులస్తుల కులవృత్తికి మాత్రమే నిషేధం జరిగిందని, కావున ప్రభుత్వం వారు సొండి కులానికి ప్రత్యేక ఉపాధి కల్పించాలని, తెలంగాణ ప్రభుత్వం వలే సారాయి వేలం పాటల్లో ప్రత్యేక రిజర్వేషన్ మరియు రాయితీలు కల్పించాలని, సొండి కులాన్ని ఓబీసీలో చేర్పించాలని, 50 వేలకు పైగా జనాభా కలిగి ఉన్న సొండి కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెహరా రాజారావు, ఉపాధ్యక్షులు యు.గణపతి రావు, టెక్కలి శాఖ అధ్యక్షులు సాహుకారి ఎల్లారావు, ప్రధాన కార్యదర్శి జి.నాగభూషణం, రత్నాల శ్రీను, డాక్టర్ గిరిబాబు, ఆర్ వి ప్రసాద్ విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల నుండి వివిధ ప్రాంతీయ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

లక్ష్య సాధన దిశగా విశ్రాంత ఉద్యోగులు పనిచేయండి

రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: నగరంలో నూతనంగా నిర్మించిన విశ్రాంత రెవెన్యూ ఉద్యోగుల కార్యాలయ భవనాన్ని రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రారంభించారు. సంఘానికి చెందిన శుభాకాంక్షలు చెబుతూ, లక్ష్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘ గౌరవాన్ని పెంచే విధంగా పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ విశ్రాంత ఉద్యోగుల సంఘం చాలా ఏళ్లుగా సంబంధిత సమస్యలపై పనిచేస్తున్నారు. అలానే కష్ట కాలంలో సమాజానికి అండగా ఉంటున్నారు. రెవెన్యూ ఉద్యోగులు సంఘ సేవ చేయడంలో ముందుంటారు. అనేక మంది మధ్య 30, 40 ఏళ్ల పాటు పనిచేసి, ఆ అనుభవం జీవిత కాలం పాటూ ఉంటుందని, మన రాష్ట్ర ప్రభుత్వంలో రెవెన్యూ విభాగం ముఖ్యమైందని, దీనిని మదర్ డిపార్ట్మెంట్ అంటారన్నారు. ఇతర విభాగాలు ఎన్యూవల్ ప్రోగ్రస్ చేరుకునేందుకు రెవెన్యూ విభాగం సాయం ఎంతో అవసరమని, ఇది ఒక భూ యాజమాన్యమే కాదు సాధారణ పరిపాలన కూడా ఈ శాఖే నిర్వహిస్తుందని, కనుక దీనిని సాధారణ పరిపాలన విభాగం అని అనవచ్చొన్నారు. ఈ శాఖ లేకుండా మనం ఈ ప్రభుత్వాన్ని ఊహించలేమని, సాధారణ వ్యక్తి కంటే విశేష అనుభవం కలిగి ఉన్న సమాజంలో ఓ గొప్ప పాత్ర నిర్వహిస్తూ ఉండాలని, రెవెన్యూ శాఖలో విశ్రాంత ఉద్యోగులు ఇదే విధంగా నడుచుకోవాలని, ఇప్పుడు రెవెన్యూ శాఖలో చట్టాలలో మార్పులు తీసుకు వచ్చే విధంగా పనిచేస్తున్నాం. చాలా నిర్ణయాలు ప్రభుత్వ పరంగా తీసుకున్నామన్నారు. సమగ్ర భూ సర్వేను నిర్వహించాం. బ్రిటీషర్ల కాలంలో సర్వే నిర్వహించాం. 1920 నుంచి 1956 వరకూ సర్వే నిర్వహించారని, ఆ తరువాత సమగ్ర భూ సర్వే చేయలేకపోయామని ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఈ ప్రక్రియ చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ రజనీకాంత్ రావు, ఏపీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌదరి పురుషోత్తం నాయుడు, జిల్లా ప్రెసిడెంట్ హనుమంత్ సాయి రామ్, రిటైర్డ్ ఎంఆర్వో పప్పల వేణు గోపాల్ రావు, రెడ్ క్రాస్ చైర్మన్ జగన్ మోహన్ రావు, సీతారాం మూర్తి, డిపి దేవ్, తదితరులు పాల్గొన్నారు.

పుల్లెల గళంతో పోరాటం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : జనసేన పార్టీ అధినేత దేశ జాతీయ స్వాతంత్ర్యోధ్యమ చరిత్ర కల్గిన పోరాట నాయకుల స్ఫూర్తితోనే కార్యక్రమాల రూపకల్పన చేసుకుంటున్న నేపథ్యంలో ఇచ్చాపురం మండలం, మున్సిపాలిటీతో పాటు పొరుగు ఒడిశా గ్రామాల వారికి అవసరమైన ప్రధాన సమస్య పరిష్కారం కోరుతు ధర్నా కార్యక్రమాన్ని ఈనెల 9వ నిర్వహించ డానికి స్థానిక జనసేన నాయకత్వం తీర్మానించింది. ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దాసరి రాజు ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ కార్యాలయంలో సమావేశమైన జనసేన కేడర్ స్థానిక రైల్వే ఎల్సీ గేటు సమస్య పై స్థానిక స్వాతంత్ర్య సమరయోధుడు పుల్లెల శ్యామసుందర్ స్ఫూర్తితో 'పుల్లెల గళం' పేరుతో తమ బాణీని వినిపించడం జరుగుతుందని ప్రకటించింది. రైల్వే గేటు ఇబ్బందులపై ఫిబ్రవరి 6న రైల్వే అధికారులకు జనసేనపార్టీ వినతిపత్రం సమర్పించినా, దానిపై నేటికీ ఎటువంటి కార్యాచరణ జరుపకపోవడం శోచనీయమని, సమస్య తీవ్రతను పరిగణనలోకి తీసుకుపోవడం వల్ల ఈ నెల 9వ తేది (ఆదివారం) స్థానిక ప్రజలు, మండల, మున్సిపాలిటీ నాయకులతో కలిసి రైల్వే గేటు సమీపంలో తమ పార్టీ శాంతియుతంగా ధర్నా చేయనున్నట్లు దాసరి రాజు వెల్లడించారు. ఈ సమావేశంలో జనసేన రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి నాగుల హరి బెహారా, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీలు తిప్పన దుర్యోధన, బైపల్లి ఈశ్వరరావు, మున్సిపాలిటీ వార్డు ఇన్‌ఛార్జీలు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో అకాల వర్షాలు

విశాలాంధ్ర-జలుమూరు : పుణ్యక్షేత్రం శ్రీముఖ లింగంతో పాటు పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం అకాల వర్షాలు పడ్డాయి. శ్రీముఖలింగం, నగరికటకం ప్రాంతాల్లో ఉరుములు గర్జనలు ప్రజలను భయభ్రాంతులను చేసిన గాలులు, మరికొన్నిచోట్ల చిన్నపాటి గాలులు తేలికపాటి వర్షాలు కురిశాయి. రెండవ పంట(రబీ) పండించిన రైతులు గత రెండు రోజులుగా కోతలు, నూర్పులు జరగడంతో రోడ్లపై ధాన్యం ఎగరబోస్తున్న రైతుల బాధలు అంతాఇంతా కాదు. ఏమైనా అకాల వర్షాలతో రైతుల ఇబ్బందులు తప్పడం లేదు.

జోనంకిలో కాలువ పూడికతీతలు

విశాలాంధ్ర-జలుమూరు : జోనంకిగ్రామంలో శనివారం పంచాయితీ సర్పంచ్ గురుబిల్లి రమణమ్మ సూచనలతో పంచాయతీ కార్యదర్శి గుడ్ల సరోజిని సమక్షంలో మూతబడ్డ మురికి కాలువల పూడికలు తీసి కాలువలను శుభ్రపరిచారు. కాలువలో వాడుక నీరు, ఇతర అవసరాలమేరకు కాలువలను నియోగించుకోవాలని సూచించారు. కాలువలో ఎటువంటి వ్యర్థపదార్థాలు చెత్తా చెదారం వేయకూడదని సర్పంచ్ ప్రజలను కోరారు. చెత్త వేయుటకు ప్రత్యేక చెత్తబండిని వినియోగించుకోవాలని కెవీఆర్ ప్రజలని కోరారు. ఇది మన ఊరు.. మనవీధులను మనమే శుభ్రం చేసుకోవాలని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో వీరితోపాటు పంచాయతీ సభ్యులు దుంగ దాలయ్య, లక్ష్మణరావు పాల్గొన్నారు.

సోంపేట చిన్నారులు విజయవాడలో నాట్యప్రదర్శన

విశాలాంధ్ర-సోంపేట : సోంపేటకు చెందిన శ్రీనటరాజ నాట్యమండలి నాట్యగురువు ఇద్ది కామేశ్వరి ఆధ్వర్యంలో శిష్య బృందం ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలోజయ హో భారతీయం వారి ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు సందర్భంగా జరిగిన నాట్యప్రదర్శన ఎంతో మందిని ఆకట్టుకుంది. అనేక మందిని కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా నాట్యగురువు ఇద్ది కామేశ్వరికి ఆచార్యరత్న బిరుదుతోను, చిన్నారులు వాసుదేవు, వై.స్వాతి, కె.శ్రీలక్ష్మి, పి.జాస్మిత, ఆర్.స్నేహలకు నాట్యసిరి అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాట్య మండలి కార్యదర్శి పత్రి శ్రీకాంత్ కూడా పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని అచ్చంనాయుడు, రామ్మోహన్‌నాయుడు పరామర్శ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం రుంకుహనుమంతపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు గోక ఆనందరావు మృతి చెందడంతో, ఆ కుటుంబ సభ్యులను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చం నాయుడు, పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదివారం పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

హాటకేశ్వరుని దర్శించుకున్న మంత్రి ధర్మాన



విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: సింగుపురం కొండ పై వెలసిన శ్రీ హాటకేశ్వర స్వామి కొండమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, డాక్టర్ విజయకుమార్, హర్షవల్లి, టీడీపీ యువ నాయకులు గొండు శంకర్ లు పాలొని శ్రీస్వామి వారి తీర్థప్రసాదం స్వీకరించి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య నాయుడు ఆలయ అనువంశిక ధర్మకర్త, సర్పంచ్ మరియు రూరల్ మండల కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఆదివారం గణితంపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-పలాస : ఉద్దాన ప్రాంత విద్యాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో యు.వి.వి గ్రంథాలయం నీలావతిలో ప్రతి ఆదివారం ఉదయం 8 నుంచి 10.30 గంటల వరకు ఉపాధ్యాయులు సి.హెచ్.హేంబాబురావు, దున్న నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గణిత ప్రాథమిక భావనలపై కార్యక్రమం జరుగుతుందని ఒక ప్రకటనలో యు.వి.వి.అధ్యక్షులు బత్తిన ఓంకార్ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.